సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

చిక్కడపల్లి, సెప్టెంబర్ 26: ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని, త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీజేఎంయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఇకపై స్వతంత్రంగానే కొనసాగుతుందని తెలిపారు. గతంలో ఎస్‌డబ్ల్యూయూ, ఐఎన్‌టీయూసీ యూనియన్లతో పనిచేశామని, ప్రస్తుతం ఆ యూనియన్లతో పనిచేయడం లేదని తెలిపారు. కార్మికులపై పెంచిన పని భారాన్ని వెంటనే తగ్గించాలన్నారు. అక్రమంగా సస్పెండ్ చేసిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముఖ్య ఉపాధ్యక్షుడు టీడీవీకే రావు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌నాథ్, గోలి రవీందర్, స్వాములయ్య, వెంకటేశ్వర్లు, కళ్యాని, ఆర్ ఎన్.రావు, అతిక్, పీకే మూర్తి, నాగేంద్ర, రాఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

హోటల్ గదిలో యువకుడి ఆత్మహత్య

బేగంపేట, సెప్టెంబర్ 26: భూపాలపల్లికి చెందిన అక్షయ్‌కుమార్ (24) సికింద్రాబాద్ బండిమెట్‌లోని ఓ హోటల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. అక్షయ్‌కుమార్ ఐటీఐ పూర్తి చేసుకుని నగరానికి వచ్చాడు. కొంత కాలం ఉద్యోగం కూడా చేశాడు. ఇటీవల కొత్త బైక్ కొనుగోలు చేసి స్వగ్రామానికి వెళ్లాడు. మంగళవారం రాత్రి నగరానికి తిరిగి వచ్చి, హోటల్‌లో ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. ఆ తర్వాత అతడు వాట్సాప్ స్టేటస్‌లో కుటుంబసభ్యుల ఫొటోలు పెట్టాడు. దీంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులకు పలుమార్లు ఫోన్ చేసినా అతడు మాట్లాడలేదు. దీంతో కుటుంబ సభ్యులు బుధవారం రాత్రి నగరానికి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్షయ్‌కుమార్ ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా అతడు ఉంటున్న ప్రదేశాన్ని గుర్తించిన పోలీసులు.. హోటల్ గదికి వెళ్లి చూడగా ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ధర్నాలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 26: పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం, టి.జి. విజయ డెయిరీ పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలో పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గురువారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వివిధ జిల్లాల నుంచి పాడి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ.. పాడి రైతులకు ఐదు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైతాంగం తీవ్ర అసంతృప్తితో ఉన్నదని తెలిపారు. పాడి సంరక్షణ మందులు, గడ్డి విత్తనాలు 50 శాతం సబ్సిడీపై ఇవ్వాలన్నారు. బిల్లులు సకాలంలో రాకపోవడంతో రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.150 కోట్లకు కేవలం ప్రభుత్వం రూ. 50 కోట్లు మాత్రమే విడుదల చేసిందని, దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాడి రైతులకు కూడా రైతు బీమా సధుపాయం కల్పించాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. రైతుల ఇంటి వద్దకే పశువైద్య సౌకర్యాన్ని మొబైల్ వ్యాన్‌ల ద్వారా అందించాలన్నారు. పాడి రైతుల పిల్లల చదువులకు స్కాలర్ షిప్ ఇవ్వాలని కోరారు. పశుసంవర్ధక శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. లీటర్‌కు ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ఎన్నికల హామీ మేరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాడి రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతం చేస్తామని తెలిపారు. మంగం నర్సింహ, సాదం రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, మూడు శోభన్ , ఉప్పలయ్య , వీరమల్లు, రాజయ్య, జి.వెంకటేశ్, ఉత్తమ్, రమేశ్, కృష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ వైద్యులను అభినందించిన.. బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్స నిర్వహిస్తున్న నిమ్స్ వైద్యులను బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ అభినందించారు. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ వైద్యులు దన్నపనేని రమణ, నిమ్స్ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి డాక్టర్ అరమేశ్వర్ రావు నేతృత్వంలో పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు జరుగుతున్న విషయం తెలిసిందే. గురువారం నిమ్స్‌ను సందర్శించిన గారెత్ విన్ వైద్యులతో మాట్లాడారు. చిన్నారుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ సహకారంతో ఉచిత వైద్యం అందించడం గొప్ప విషయమని, ఇందులో బ్రిటన్ వైద్యులు పాలుపంచుకోవడం ఆనందంగా ఉన్నదన్నారు. డాక్టర్ రమణ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వ సహకారంతో ఈ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన రోగులు సైతం వస్తున్నారని తెలిపారు.

లక్షణాలు లేకుండానే గుండెపోటు: డాక్టర్ ఎన్‌జీ శాస్త్రి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26: సామాన్యుల్లో ఎలాంటి లక్షణాలు లేకుండానే గుండెపోటు వస్తున్నదని జీవీకే హెల్త్ హబ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్‌జీ శాస్త్రి తెలిపారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీకృష్ణతో కలిసి మాట్లాడారు. మధుమేహం, రక్తపోటు, అధిక బరువు, కుటుంబ నేపథ్యం, పోస్ట్ కోవిడ్ వంటివి గుండె జబ్బులకు ప్రధానంగా కారణమవుతున్నాయన్నారు. అలాంటి వారిలో గుండె జబ్బులు సైతం పైకి కనపడవని, ఎలాంటి లక్షణాలు లేకుండానే గుండెపోటు వచ్చి.. ఆకస్మికంగా మరణిస్తున్నారన్నారు. ఆయా వ్యాధులతో బాధపడే వారు ప్రతి ఏడాది పరీక్షలు చేయించుకోవాలని, ముందస్తుగా గుర్తిస్తే గుండె పోటును నివారించవచ్చన్నారు.

ప్రతిష్ఠాత్మక చెస్ ఒలింపియాడ్‌లో పసిడి పతకంతో మెరిసిన యువ గ్రాండ్‌మాస్టర్ అర్జున్‌కు గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న సాట్స్ అధికారులు

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా శ్రీశైలం

హైదరాబాద్ ఆట ప్రతినిధి, సెప్టెంబర్ 26: తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా డి.శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా ఆండాలు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నాలుగో తరగతి సిబ్బంది అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ది బెస్ట్ కార్డియాలజిస్టుగా.. డాక్టర్ కృష్ణ మాలకొండరెడ్డి

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 26: ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 2024లో రాష్ట్రం నుంచి ఉస్మానియా దవాఖాన కార్డియాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మాలకొండరెడ్డిని ది బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డుకు ఎంపిక చేశారని తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత 25 ఏండ్లుగా వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ క్రిష్ణ మాలకొండరెడ్డిని ఈ నెల 28వ తేదీన మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేస్తారని పేర్కొన్నారు.

నేడే అంతర్ జూనియర్ కళాశాలల టేబుల్ టెన్నిస్ చాంప్

హైదరాబాద్ ఆట ప్రతినిధి, సెప్టెంబర్ 26: హైదరాబాద్ జిల్లా జూనియర్ కాలేజీ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నుంచి టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్‌ను నిర్వహించే హైదరాబాద్ జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా జూనియర్ కాలేజీ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.జక్కయ్య వెల్లడించారు. ఈ చాంపియన్‌షిప్‌ను నారాయణగూడ వైఎంసీఏ టేబుల్ టెన్నిస్ అకాడమీలో నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల లోపు తమ టీమ్‌ల ఎంట్రీలను నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల వారు ఇతర వివరాల కోసం 7032057633 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

టీఎన్జీవో భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌ఎం ముజీబ్ హుస్సేనీకి వినతి పత్రాన్ని అందజేస్తున్న కేఆర్ రాజ్‌కుమార్

పాఠశాల విద్యాశాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 26: పాఠశాల విద్యాశాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌ఎం ముజీబ్‌హుస్సేనీకి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకంలో ఇప్పటికే మంజూరైన పోస్టులకు పరిపాలనా అనుమతి రాలేదని అన్నారు. మిడ్ డే మీల్‌లో 2006లో మంజూరు చేసిన 10 అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు, 10 సూపరింటెండెంట్లు, 20 సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయన్నారు. హైదరాబాద్ జిల్లాలో విద్యా శాఖ సజావుగా సాగేందుకు జిల్లాకు మరో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టును మంజూరు చేయాలని కోరారు. ఇటీవల జరిగిన జేఏసీ సమావేశంలో ఆయా శాఖల్లో నెలకొన్న సమస్యలను జేఏసీ దృష్టికి తీసుకురావాలని సూచించిన నేపథ్యంలో వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సభ్యులు ముఖీద్ ఖురేషి, ఎం. భాస్కర్, ఫిరోజ్ అహ్మద్, ఏపీఆర్వో మహ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను అధిగమించడానికి వినూత్న విధానాలు

మాదాపూర్, సెప్టెంబర్ 26: ప్రపంచంలో ఉన్న సవాళ్లను అధిగమించేందుకు వినూత్న విధానాలు అందుబాటులో ఉన్నాయని, ఈ పరిష్కారాలు పట్టణ జీవితంపై శాశ్వత ప్రభావాన్ని చూపగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సిలికాన్ ల్యాబ్స్ ప్రతినిధి శ్రీనివాస దుక్కిపాటి అన్నారు. గచ్చిబౌలిలోని ఐఐఐటీ హైదరాబాద్‌లో గురువారం ఈ వై సన్ ఛాలెంజ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిలికాన్ ల్యాబ్స్ ప్రతినిధి శ్రీనివాస దుక్కిపాటి విచ్చేశారు. ఐఐఐటీ హైదరాబాద్ స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ చీఫ్ టెక్నాలజీ ఆర్కిటెక్ట్ అనురాధ వట్టెం, లివింగ్ ల్యాబ్ డాక్టర్ ఆఫ్తాబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో ఉన్న సవాళ్లను అధిగమించేందుకు వినూత్న విధానాలు అందుబాటులో ఉన్నాయని, ఈ పరిష్కారాలు పట్టణ జీవితంపై శాశ్వత ప్రభావాన్ని చూపగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. వై సన్ టెక్నాలజీ సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. మరింతగా కనెక్ట్ కావడానికి నగరాలను ఎనబుల్ చేసిందన్నారు. అనంతరం ఈ ఛాలెంజ్‌లో గెలుపొందిన విజేతలను ఆయన అభినందించారు. ఇందులో భాగంగా వై సన్ ఛాలెంజ్‌లో మూడు జట్లు విజయం సాధించగా.. రూ. 8 లక్షల నగదును అందజేశారు. ఈ ఛాలెంజ్‌లో డీబీఆర్ ఇన్నోవేటివ్ టెక్ మొదటి స్థానం కైవసం చేసుకోగా.. నట్టే మీనాక్షి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన టీమ్ హోరస్ రెండో స్థానంలో నిలిచింది.



విజేతలకు చెక్కును అందజేస్తున్న సిలికాన్ ల్యాబ్స్ ప్రతినిధి శ్రీనివాస దుక్కిపాటి

ఐఐఐటీ హైదరాబాద్‌లో డాట్ ఔట్‌రీచ్ సెషన్

5జీ, 6జీ సేవల విస్తరణలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు నిపుణుల సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవుట్‌రీచ్ సెషన్ నిర్వహించారు. 2030 నాటికి 193 దేశాల్లో 5జీ, 6జీ సేవలు విస్తృతం కానున్నందున.. ఈ పురోభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ కమ్యూనికేషన్ అకాడమీ జనరల్ డైరెక్టర్ దేబ్‌కుమార్ చక్రవర్తి, ప్రొఫెసర్లు ఆర్ఆర్ మిట్టర్, ప్రతీక్‌శర్మ, భరద్వాజ్ అమృతార్, అతుల్‌సిన్హా, రాజేశ్‌గుప్తా, అవినాష్ అగర్వాల్ మాట్లాడుతూ.. టెక్నాలజీలో భారత్ పురోగమిస్తున్నందున.. ఇందులో ఐఐఐటీ విద్యార్థులు భాగస్వాములై నూతన ఆవిష్కరణలకు నాంది పలుకాలని ఆకాంక్షించారు. డాట్ ప్రతినిధి మహేంద్ర శర్మ ఈ కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు.

ట్రాయ్ రూల్స్‌కు విరుద్ధంగా ఫోన్ వాడారంటూ..

వ్యాపారిని బెదిరించి.. రూ.1.49 లక్షలు దోచుకున్న నేరగాళ్లు

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 26: టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నిబంధనలకు విరుద్ధంగా మొబైల్ ఫోన్ వాడారు.. మీపై కేసులు నమోదయ్యాయంటూ.. ఓ వ్యాపారిని బెదిరించిన నేరగాళ్లు అతడి వద్ద నుంచి రూ.1.49 లక్షల నగదు కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ పరిధిలోని ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన మధుసూదన్‌రెడ్డి వ్యాపారి. అతడికి బుధవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. ట్రాయ్ నిబంధనలకు విరుద్ధంగా మీరు సెల్‌ఫోన్ వాడుతున్నారు.. మీపై 17 కేసులు నమోదయ్యాయి.. అని తెలిపాడు. ట్రాయ్ నిబంధనలకు విరుద్ధంగా ఫోన్ వాడటంతో నాన్ బెయిలబుల్ కేసులు నమోదు కావడంతోపాటు అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయ్యిందని తెలిపాడు. అనంతరం సదరు వ్యక్తి మధుసూదన్‌రెడ్డికి వీడియో కాల్‌చేసి.. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం నడుచుకున్నట్లయితే కేసులు మాఫీ అవుతాయని, కొంత నగదును తమ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని సూచించాడు. అతడు సూచించిన అకౌంట్‌కు రూ. 1.49 లక్షల నగదును మధుసూదన్‌రెడ్డి ట్రాన్స్‌ఫర్ చేశాడు. కొద్ది సేపటి తర్వాత బాధితుడు కాల్ చేయగా సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. మోసపోయినట్టు గుర్తించిన మధుసూదన్‌రెడ్డి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార గృహం నిర్వహిస్తున్న నిందితుల అరెస్టు

కాచిగూడ, సెప్టెంబర్ 26: గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంట్లో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ముగ్గురిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ కథనం ప్రకారం.. కాచిగూడలోని కుద్బిగూడలో కొంత కాలంగా శ్రీనివాసులు (60) అనే వ్యక్తి వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి శ్రీనివాసులు ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఒక యువతితో సహా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారుడైన శ్రీనివాసులు, వేర్వేరు ప్రాంతాల నుంచి యువతులను సరఫరా చేస్తున్న రఫీక్ ఉల్ ముల్లా, విటుడు సంతోష్ మిశ్రాను గురువారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

ప్రేమ విఫలమై.. కూలీ ఆత్మహత్య

కాచిగూడ: ప్రేమ విఫలమై ఓ కూలీ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. నల్లకుంటలోని పోచమ్మబస్తీకి చెందిన ఆర్.రాజ్‌కుమార్ (32) కూలీ. ప్రేమ విఫలమై మనస్తాపం చెందిన అతడు గురువారం సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ చిమ్నా నాయక్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

దాడి చేసి.. సెల్‌ఫోన్ స్నాచింగ్

వెంగళరావునగర్: నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిపై దాడి చేసిన దుండగులు సెల్‌ఫోన్ లాక్కెళ్లారు. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్న ఎం.నవీన్ గురువారం తెల్లవారుజామున వెంగళరావునగర్ కాలనీ నుంచి అమీర్‌పేటకు నడుచుకుంటూ వెళ్తున్నాడు. మార్గమధ్యలో బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు అతడిపై దాడి చేశారు. నవీన్ వద్ద నుంచి సెల్‌ఫోన్ లాక్కున్నారు. బాధితుడు కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఇద్దరికి గాయాలు

కీసర, సెప్టెంబర్ 26: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ముగ్గురు స్నేహితులు రామాయన్ దాస్, రామ్‌కుమార్, రూపేశ్‌కుమార్ కలిసి పల్సర్ బైక్‌పై గురువారం చీర్యాల్ పరిధిలోని చెరువుల్లో చేపలు పట్టడానికి బయలుదేరారు. చీర్యాల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని జగన్‌మోహన్‌రెడ్డి గార్డెన్‌కు సమీపంలో ఉన్న మూల మలుపు వద్ద ప్రమాదవశాత్తు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న రామాయన్ దాస్ పైకి ఎగిరి.. అదే సమయంలో కీసర నుంచి అతివేగంగా ఈసీఐఎల్ వైపు వస్తున్న లారీ వెనుక టైర్ కింద పడిపోయాడు. ఆయనకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో గాంధీ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ చనిపోయాడు. బైక్‌పై ఉన్న మరో ఇద్దరికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ మహం మాంత్రికుడు

★కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిట్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984. NT-334815

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా।। గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

BUILDING & CONSTRUCTION

★కేవలం 1650/- లకే per Sft.. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజనీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. Ph: 9398162671. NT-338756

CATERING

★రుచికరమైన శుచికరమైన వంటలు మా ప్రత్యేకం... మీ ఇంట్లో జరిగే శుభకార్యాలకు సౌత్ ఇండియన్, వెజ్, నాన్-వెజ్, చైనీస్ వంటలు మీకు నచ్చిన రీతిలో, మీరు మెచ్చే విధంగా క్యాటరింగ్ చేయబడును. Cont: 7981220427. NT-338755

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-338852

★మాదాపూర్, మేడ్చల్, ఫోరంమాల్, టోలిచౌకి, పంజాగుట్టలో పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్, లేడీస్ కావలెను. ESI, PF కలదు. SBN సర్వీసెస్, పంజాగుట్ట. 8790888171 / 9121949397. NT-331780

★ఫర్నీచర్ ఆఫీస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అర్హతనుబట్టి 8 వేల నుండి 15 వేలు. హ్యాపీ బార్ ప్రక్కన, రామంతపూర్, ఉప్పల్. సంప్ర: 6302606396. NT-336724

CHANGE OF NAME

★I, P KRISHNAMOHAN, R/o. M-10, Sri Srila Park Pride, Hydernagar, Kukatpally, Ranga Reddy, PIN: 500 049, Telangana. Changed My Name as PAGADALA KRISHNA MOHAN. NT-338766

★I, KASULA CHANDANA, W/o. Kasula Chandrashekar, Aged 48 Years, Occ: House-hold, R/o. H.No. 1-51, Sulthanpally Village, Shamshabad Mandal, Ranga Reddy District, Telangana State, do hereby state that I got Married with KASULA CHANDRASHEKAR GOUD on 12-10-1995 as per Hindu Rights and Customs. That before Marriage My Name has been Recorded in My SSC Certificate as B KAVITHA RANI and after My Marriage My Name has been Changed as KASULA CHANDANA. Therefore, I hereby My Name and shall hereafter be known as KASULA CHANDANA for all future purpose. NT-338853

★I, PESARIKAYALA PADMA, W/o. Pesarikayala Narasimha Reddy, R/o. H.No. 3-77, Mallikarjuna Nagar, Medipally Mandal, Medchal Dist., Telangana. Changed My Name from PESARAKAYALA PADMA to PESARIKAYALA PADMA, is one and same person's Name only. NT-335066

CHANGE OF NAME

★I, MOHAMMED IBRAHIM ABDUL HAFEEZ, S/o. Abdul Hafeez, R/o. 19-5-31/A/26/3, Bahadurpura, Hyd., TS-64. Changed My Name as MOHAMMED IBRAHIM. NT-335066

★I, MANOJ MAJETHIA, S/o. Gopalji Govindji (Old Name), R/o. 15-4-206, Gowliguda Chaman, Osmanshahi, Begum Bazar, Nampally, Hyderabad-500 012, Telangana, India. Changed My New Name as MANOJ GOPALJI MAJETHIA, S/o. Gopalji Govindji Majethia. NT-333066

★I, KARINGULA SRINIVAS REDDY, S/o. Late Narsimha Reddy, R/o. 6-5, Plot No. 813, Budda Nagar Colony, Peerzadiguda, Medipally, Medchal-Malkajgiri Dist., T.G. Changed My Daughter Name as KARINGULA VAISHNAVI REDDY instead of KARINGULA VAISHNAVI. NT-335169

LOST

★I, KUNDAPURA PRANITHA GOTA, W/o. K.Raghavendra Gota, R/o. Flat No. 407, 6th Block, MIG, Chitrapuri Colony, Manikonda Jagir, RR Dist., T.S. I Lost My Original Sale Deed Doct. No. 9498/2022, during House Renovation. If anyone found, pls. Call: 9704631345. NT-333067

★I, SAVARA JOHN, S/o. Savara Purushotham, H.No. 5-4, Agape Center Church, Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri District-500 092, TS. I have Lost My Original Passport (No: L6012000), issue Date: 19/11/2013 & Expiry: 18/11/2023 while I am shifting My House on 06/09/2024. So, issue me a New Passport for further purpose. NT-1333

★I, ABUL HAMEED SULAIMAN, S/o. Late Shaik Fareed, R/o. H.No. 1-6-925, Zamistanpur, Musheerabad Near Ekminar Masjid. Lost My Original Passport No: O84963 which was Lost during shifting of My Shop Papers. If anybody found, please Contact: 9396417561. NT-338765

★I, Mr. SUDHAKAR JETTY, S/o. Jetty Narsing Rao, R/o. Flat No. 504, D-Block, The Lawnz, Kokapet Vill., Gandipet (M), R.R. Dist., T.S-75, has Lost My Link Doct. No. 602/1980. If anyone found, pls. Cont: 7337000295. NT-335067

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205